ప్రాణాలు తీస్తున్న సెల్‌ఫోన్ డ్రైవింగ్

ఇయర్ ఫోన్ల వినియోగం కూడా.. నిబంధనలు పాటించని వాహనదారులు

"బంజారాహిల్స్‌లో ఇద్దరు బీటెక్ విద్యార్థులు ఇయర్ ఫోన్‌లు పెట్టుకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. వెనకాల వస్తున్న వాహనాల హారన్‌లు వినిపించుకోకుండా సంగీతం వింటూ ముందుకు సాగుతున్నారు. ఇంతలో అదే దారిలో వెళ్తున్న కారు వారిని ఓవర్‌టెక్ చేసి వెళ్లిపోయింది. హఠాత్తుగా కారు పక్క నుంచి వెళ్లడంతో వాహనాన్ని నియంత్రించలేక కిందపడడంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఇయర్ ఫోన్లు పెట్టుకోకపోయి ఉంటే వెనకాల వచ్చే వాహనాలను అంచనా వేసే అవకాశం ఉండేదని పోలీసులు అభిప్రాయపడ్డారు."

"ఎస్‌ఆర్‌నగర్‌లో ఇంటర్ విద్యార్థిని ఇయర్ ఫోన్లు పెట్టుకొని రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. దీంతో విద్యార్థిని కాలు విరిగింది. ద్విచక్ర వాహనదారుడు చాలా దూరం నుంచి హారన్ కొడుతున్నప్పటికీ ఇయర్ ఫోన్లు ఉండడం వల్లే ప్రమాదం జరిగిందని దర్యాప్తులో తేలింది."





బంజారాహిల్స్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఇయర్ ఫోన్లు పెట్టుకొని పాటలు వింటూ, లేదంటే ఎవరితోనో మాట్లాడుతూ వాహనాలపై దూసుకెళ్తుంటారు. మరికొందరు తాము ధరించే హెల్మెట్‌లో సెల్‌ఫోన్ ఇరికించి మాట్లాడుతూ ముందుకు సాగుతుంటారు. కార్లు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వెనక, పక్క నుంచి వచ్చే వాహనాలను గుర్తించకుండా, హారన్ మోగించినా వినిపించుకోకుండా ప్రమాదాలకు కారణమవడమే కాకుండా కొన్ని సందర్భాల్లో తామే ప్రమాదాల బారిన పడుతుంటారు. గతంలో యూసుఫ్‌గూడ గణపతి కాంప్లెక్స్ సమీపంలో నిలిపిన ఓ వాహనం అదుపుతప్పి రహదారి మీదకు వెళ్లింది. అదే సమయంలో అటుగా వస్తున్న యువతి ఇయర్ ఫోన్లు పెట్టుకోవడంతో విషయాన్ని గుర్తించలేకపోయింది. చుట్టుపక్కల వారు కేకలు వేసినా వినిపించుకోలేదు. చివరకు వాహనం ఢీకొట్టడంతో మృతిచెందింది. ఇలా, సెల్‌ఫోన్ వల్ల జరుగుతున్న ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసులు నడుం బిగించారు.

పెరుగుతోన్న ప్రమాదాలు

పశ్చిమ మండలంలోని ట్రాఫిక్ ఠాణాల పరిధిలో యేటికేడు సెల్‌ఫోన్ కారణంగా ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. పంజాగుట్ట, ఎస్‌ఆర్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ఠాణాల పరిధిలో గమనిస్తే జూబ్లీహిల్స్ మినహాయించి మిగిలిన మూడు ప్రాంతాల్లో ఈ కేసుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. యువత అధికంగా ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారులను దాటే క్రమంలోనే చాలామంది ఇయర్ ఫోన్‌లను, సెల్‌ఫోన్‌లను వదలడం లేదు. దీంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది.

కేసులు పెడుతున్నా..

ఇయర్ ఫోన్‌లు ఉపయోగించే వారిపై పోలీసులు ఎప్పటికప్పుడు కేసులు పెడుతున్నారు. చలానాలు విధిస్తున్నారు. కానీ, అనుకున్న స్థాయి లో మార్పు ఉండడం లేదని పెట్టిన కేసుల గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఆన్‌లైన్ వ్యాపారం వచ్చాక డెలివరీ బాయ్‌లు ఇయర్ ఫోన్లపైనే ఆధారపడ్డారు. ఇయర్ ఫోన్ల ద్వారా వినియోగదారులతో మాట్లాడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇతరులకు ప్రాణసంకటంగా మారుతున్నారు. వీరికి కౌన్సెలింగ్ ఇస్తే ఎలా ఉంటుంది అనే దానిపై పోలీసులు సమాలోచన చేస్తున్నారు.

చలానాలతో పాటు అవగాహన పెంచుతున్నాం



సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్న వారిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. ట్రాఫిక్‌లో వెళ్లే సమయంలో అలాంటి వారిని గుర్తించి చలానాలు వేస్తున్నాం. మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సెలింగ్ ఇస్తున్నాం. వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అవగాహన కల్పిస్తున్నాం. వాహనదారులు, పాదచారులు సైతం రోడ్డుపై వెళ్లేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి.

- కట్టా హరిప్రసాద్, ట్రాఫిక్ ఏసీపీ, పంజాగుట్ట

	2022	2023	2024	2025 (జూలై వరకు)
పంజాగుట్ట	380	3,361	2,379	732
ఎస్ఆర్ నగర్	1,325	1,728	831	661
జూబ్లీహిల్స్	540	793	728	321
బంజారాహిల్స్	1,163	1,555	1,243	642
మొత్తం కేసులు	3,408	7,437	5,181	2,357



సమావేశంలో మాట్లాడుతున్న బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి

చందాలు వసూలు చేస్తే కఠిన చర్యలు: ఏసీపీ

బేగంపేట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): గణపతి మండపాల పేరుతో బలవంతంగా చందాలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి అన్నారు. శనివారం రాత్రి బేగంపేటలోని ఫంక్షన్ విల్లాలో మండపాల నిర్వాహకులు, శాంతి సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గణపతి మండపాల నిర్వాహకులతో పాటు ట్రాఫిక్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, గణపతి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం డ్రగ్ ఫ్రీ తెలంగాణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే చెడు ఫలితాలను వివరించడంతో పాటు సమాజం నుంచి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, డీఐ శ్రీనివాసులు, ఎస్ఐ శ్రీధర్‌తో పాటు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



ప్లే గ్రౌండ్‌లో షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న కిలారి మనోహర్

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి: మనోహర్

ఎర్రగడ్డ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేయాలని మాజీ కార్పొరేటర్ రాజీవ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కిలారి మనోహర్ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించే క్రీడా పోటీల్లో భాగంగా ఆదివారం విద్యార్థులకు షటిల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం విద్యార్థులకు పోటీలను నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి బాలయ్య పాల్గొన్నారు.



మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న నటరాజ్ నగర్ సంక్షేమ సంఘం నాయకులు

నటరాజ్ నగర్ రోడ్డు విస్తరణకు కృషిచేస్తాం

ఎర్రగడ్డ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నటరాజ్ నగర్ రోడ్డు విస్తరణకు పూర్తిస్థాయిలో కృషిచేయనున్నట్లు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఎర్రగడ్డలోని నటరాజ్ నగర్ సుల్తాన్ నగర్ నేతాజీ నగర్‌లో ఆయన ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని దశాబ్దాలుగా నటరాజ్ నగర్ రోడ్డు విస్తరణ పెండింగ్‌లో ఉందని ఈ రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని గతంలో వాటర్ ట్యాంక్ ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన లాంటివి చాలా జరిగాయని స్థానికులు తన దృష్టికి తెచ్చారన్నారు. రోడ్డు విస్తరణ కోసం అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బస్తీలలోని మంచినీటి పైప్‌లైన్లలో మురుగు సరఫరా అవుతున్నట్లు రోడ్లు డ్రైనేజీ సమస్యలు అనేకం ఉన్నట్లు ప్రజలు అంజన్ కుమార్ యాదవ్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్లు మహమ్మద్ కాజా పాషా, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణ కుమార్, సంఘ సేవకులు పాల్గొన్నారు.



వ్యాస పూజ, నందనోత్సవంలో భాగంగా శ్రీదల ప్రభుపాదలకు 108 కలశాభిషేకం నిర్వహిస్తున్న హరేకృష్ణ మూవ్‌మెంట్ నిర్వాహకులు

వ్యాస పూజ.. నందనోత్సవం

బంజారాహిల్స్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌రోడ్డు నెంబరు 12 స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి (స్వర్ణ) దేవాలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆదివారం, వ్యాసపూజ మహోత్సవం, నందనోత్సవం ఘనంగా జరిగింది. నందనోత్సవంలో భాగంగా గోదాకృష్ణ అభిషేకం, శ్రీకృష్ణుడి సంకీర్తన సేవ నిర్వహించారు. 108 కలశాభిషేకం నిర్వహించారు. శ్రీదల ప్రభుపాదాలకు మహాభిషేకం నిర్వహించి 1008 రకాల నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్యచంద్రగౌరదాస పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య రూపకం

మాదాపూర్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో సాయి నటరాజ అకాడమి అఫ్ కూచిపూడి డాన్స్ గురువు రమాదేవి "రసోల్లాస్" నృత్య ఉత్సవాన్ని నిర్వహించారు. దెబ్జాని చటర్జీ భరత నాట్య ప్రదర్శనలో మీరా భజన, టాగోర్ సంగీత గీతం, మధుసూదన్ భరతాంజలి కేరళ నటనా ప్రదర్శనలో కృష్ణ గాధ, భరతనాట్య ప్రదర్శనలో శబ్దం, తిల్లాన అంశాలను, కూచిపూడి నృత్య ప్రదర్శనలో కృష్ణ జనన శబ్దం, కళింగ అర్ధనా తిల్లాన అంశాలను ప్రదర్శించారు. 'నాట్య కళా కుశల సాగర అవార్డు 2025ని పియల్ భట్టాచార్య ఇచ్చి సత్కరించారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారిని



సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ జంతు ప్రేమికులతో కలిసి ఆసరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లవ్ హైదరాబాద్ నుంచి ఇందిరాగాంధీ చౌరస్తా వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ.

- ఖైరతాబాద్, (ఆంధ్రజ్యోతి)

అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేస్తాం

●పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తాం ● రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేడ్కర్

పంజాగుట్ట, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా జరిగే అన్ని ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావు అంబేడ్కర్) జాతీయ అధ్యక్షుడు, అంబేడ్కర్ మనవడు డాక్టర్ భీమ్ రావు యశ్వంత్ అంబేడ్కర్ అన్నారు. ఈవీఎంలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి, కలిసి వచ్చే పార్టీలతో కలిసి ఈ నెల 19న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్‌ను, ఇతర కార్యవర్గాన్ని ప్రకటించి, వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనార్టీల పక్షాన నిలబడే పార్టీ ఏదీ లేదని, ఒక్క తమ పార్టీ మాత్రమే వారి పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతుందన్నారు. దక్షిణాదిలో తమ పార్టీ అడుగుపెడుతోందని, తమిళనాడులో అక్కడ అధికారంలో ఉన్న పార్టీతోను, మిగతా రాష్ట్రాలలో తమతో కలిసి వచ్చే పార్టీలతో పని చేస్తామని అన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని, రాబోయే అన్ని ఎన్నికలలో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలలో రథయాత్ర, జీహెచ్ఎంసీలో పాదయాత్రలు చేపడుతామని గాలి వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గవ్వల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ముబాషీర్, డాక్టర్ అర్చన, దుర్గం లచ్చయ్య, కోశాధికారిగా మురళి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా డాక్టర్ వనజ, ఉద్యోగుల విభాగం అధ్యక్షుడిగా కె.మల్లయ్య, ముస్లిం వింగ్ అధ్యక్షుడిగా సయ్యద్ ఎజాజ్ హుస్సేన్, యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఎండీ అక్బర్ అలీ, తదితరులు నియమితులయ్యారు. వీరితో పాటు ఏడు జిల్లాలకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించారు. ఈ సమావేశంలో పార్టీ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి డాక్టర్ చంద్రకాంత్, ఏపీ అధ్యక్షుడు యు.దేవీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కమిటీ సభ్యులతో భీమ్‌రావు యశ్వంత్ అంబేడ్కర్, గాలి వినోద్ కుమార్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీయే లేదు : మంత్రి వివేక్



రహ్మత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వివేక్

బోరబండ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పోటీయే లేదని, ఇక్కడ నుంచి బరిలో నిలిచేందుకు ఆశావహుల నడుమ తీవ్ర పోటీ నెలకొందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. హెచ్.ఎఫ్.నగర్ ఫేజ్-2 ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి జరిగిన రహ్మత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు "నఫ్రత్ కీ బాజార్ మే ముహబ్బత్ కీ దుకాణ్" మాదిరిగా ముందుకు వెళ్లాలని ఆయన చమత్కరించారు. రహ్మత్ నగర్ డివిజన్ లో అభివృద్ధి కోసం రూ.20కోట్లు మంజూరు చేయించానని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. డివిజన్ లోని సమస్యలు ఎన్నికలకు ముందే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బి. భవానీశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి అజహరుద్దీన్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి, కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కంచుకోటగా మారుస్తాం: అంజన్

వెంగళరావునగర్, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఎవరికి ఇచ్చినా వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, డివిజన్ మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారుస్తామని,మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తల తోపులాట.. బయటపడిన విభేదాలు

బోరబండ, ఆగస్టు 17 ఆంధ్రజ్యోతి): సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సమక్షంలో రహ్మత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీలో విబేదాలు బట్టబయలయ్యాయి. హెచ్.ఎఫ్.నగర్ ఫేజ్-2 ఫంక్షన్ హాలులో నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భవానీశంకర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి డివిజన్ కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో భవానీ వర్గంగా పేర్కొనే సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు అనుచరులతో కలిసి కార్యక్రమానికి వచ్చిన డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డిని భవానీ వర్గీయులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. మంత్రి సమక్షంలోనే సి.ఎన్.రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది.

వేదిక వరకు కార్పొరేటర్, అనుచరులను ఆపేందుకు ప్రయత్నించిన భవానీ వర్గీయులు వేదిక వద్ద వారిని కిందకు తోసేశారు. ఇదే ఫంక్షన్ హాల్ లో ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో తమను పిలవలేదని విమర్శించారు. తమ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పిలవని పేరంటానికి ఎలా వస్తారని నిలదీశారు. ఎస్.ఆర్.నగర్ డివిజన్ ఏసీపీ రాఘవేంద్ర రావు ఆధ్వర్యంలో బోరబండ పోలీసులు కార్యకర్తలను అదుపు చేశారు. వేదిక మీద కూడా గలాటా జరగడంతో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. బూత్ కమిటీ సమావేశం కోసం ఫంక్షన్ హాల్ తాళాలు ఇవ్వకపోతే తాళాలు పగులగొట్టి సమావేశం ఏర్పాటు చేసినట్లు భవానీ వర్గీయులు మంత్రి, కాంగ్రెస్ పార్టీ నేతలకు ఫిర్యాదు చేశారు.

త్వరలో ఎర్రగడ్డ - హైటెక్ సిటీ రోడ్డు విస్తరణ పనులు

ఎర్రగడ్డలో పర్యటించిన అభివృద్ధి పనుల పరిశీలన బృందం

ఎర్రగడ్డ, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ నుంచి హైటెక్ సిటీ వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండడం వలన అనేక సమస్యలు తలెత్తుతున్నాయని త్వరలో రోడ్డు విస్తరణ పనులను చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూకట్‌పల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారు సీఎం ఆదేశాల మేరకు, మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనలతో ఎర్రగడ్డ డివిజన్‌లోని సమస్యలను పరిశీలించడానికి పలు ప్రాంతాలలో పర్యటించారు. ముఖ్యంగా ఎర్రగడ్డ కల్పతరువు నుంచి హైటెక్ సిటీ రోడ్డు విస్తరణను ఏ విధంగా నిర్వహించాల్సి ఉంటుంది.. దాని వల్ల వచ్చే పరిణామాలు ఎలా ఉంటాయి అన్న విషయాలనునాయకులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న జనప్రియ, బ్రిగేడ్ సీటాడెల్, బృందావనం, కల్పతరు తదితర అపార్ట్‌మెంట్‌లలో వారు పర్యటించి అక్కడ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రోడ్లు, మంచి నీరు, డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని స్థానికులు తెలిపారు. పర్యటన పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందజేసి చర్యలు తీసుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవి గౌడ్, నాయకులు గంటా మల్లేష్, రమేష్ నాయక్, కల్పతరు వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చేకూరు హనుమంతు నాయుడు, వివిధ అపార్ట్‌మెంట్స్ నాయకులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో పర్యటిస్తున్న కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి



శిబిరానికి ఎంపికైన క్రీడాకారులు

'వోక్సెన్'లో బాస్కెట్‌బాల్ శిక్షణ శిబిరం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ చాంపియన్‌షిప్ కోసం తెలంగాణ యువ క్రీడాకారులను సన్నద్ధం చేసేందుకు నగరంలోని వోక్సెన్ విశ్వవిద్యాలయంలో బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరాన్ని తెలంగాణ బాస్కెట్‌బాల్ సంఘం (టీబీఏ) నిర్వహిస్తోంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్టు టీబీఏ కార్యదర్శి పృథ్వీశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ట్రయల్స్‌లో ప్రతిభావంతులైన 25 మంది అమ్మాయిలు, 24 మంది అబ్బాయిలను శిబిరానికి ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులను వోక్సెన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ రౌల్ వి.రోడ్రిగేజ్ అభినందించారు.

టూరిజం శాఖకు.. బల్కంపేట ఎల్లమ్మ మండపం

అమీర్‌పేట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వం టూరిజం శాఖ ప్రసాదం స్కీంలో భాగంగా నిర్మించనున్న నూతన భవన నిర్మాణం కోసం ఆలయం వెనుకాల ఉన్న కల్యాణ మండపాన్ని తొలగించేందుకు ఎట్టకేలకు తేదీ ఖరారు చేశారు. సోమవారం ఉదయం ఈ భవనాన్ని కూల్చివేసి ఈ స్థలాన్ని టూరిజం శాఖకు అప్పగించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునిక హంగులు, అధునాతన సౌకర్యాలతో కూడిన నూతన భవనం భక్తులకు అందుబాటులోకి రానుండడంతో స్థానికులు, నూతన ఆలయ పాలక మండలి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బల్కంపేట ఎల్లమ్మకు అలంకారం

అమీర్‌పేట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం మూడవ ఆదివారం పురస్కరించుకుని బల్కంపేట ఎల్లమ్మను పసుపు కొమ్ములు, కొబ్బరి కాయలు, పూలతో సుందరంగా అలంకరించారు. రోజుకో విధంగా అలంకృతురాలైన ఎల్లమ్మను దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ కిటకిటలాడాయి.



ముస్తాబైన బల్కంపేట ఎల్లమ్మ

బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందాలి



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మోహిత్ కృష్ణ

బంజారాహిల్స్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందినపుడే అంబేడ్కర్ ఆశయం నెరవేరుతుందని సుప్రీంకోర్టు అడ్వకేట్ మోహిత్ కృష్ణ అన్నారు. ఫిలింనగర్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల వెలుగు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మణ్, గ్రేటర్ అధ్యక్షుడు బత్తుల మధుసూదన్, బీసీ సంఘం సభ్యుడు భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బంజారాలకు వేర్వేరు రిజర్వేషన్లు ఎందుకు?

మాజీ మంత్రి రవీంద్ర నాయక్

పంజాగుట్ట, ఆగస్టు17 (ఆంధ్రజ్యోతి): ఒకే దేశం... ఒకే రాజ్యాంగం, ఒకే ఎన్నికలు ఉన్నప్పుడు ఒకే భాష, సంస్కృతి,సాంప్రదాయాలు ఉన్న బంజారాలకు ఒకే రిజర్వేషన్ ఎందుకు లేదు, దేశంలోని వివిధ రాష్ట్రాలలో వేరువేరు జాబితాలలో ఎందుకున్నారని మాజీ మంత్రి రవీంద్ర నాయక్ ప్రశ్నించారు. అఖిల భారత బంజారా మహాసేవా సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవో బంజారా - మారో నంగారా-జాగో బంజారా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహా సేవా సంఘ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగన్ నాయక్ విశ్లావత్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులతో కలిసి నగారా మోగించారు.



ఎల్లారెడ్డిగూడకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్సీ మీర్జా రియాజ్, సోమాజిగూడ డివిజన్ నాయకుడు షేక్ జాఫర్

- (బంజారాహిల్స్, (ఆంధ్రజ్యోతి)

వర్షాలకు రోడ్లు ఛిద్రం

ప్రజలకు తప్పని తిప్పలు



డైమండ్ పాయింట్ వద్ద గుంతలు పడిన రోడ్డు



రాజరాజేశ్వరి గార్డెన్ వద్ద గుంతలు పడిన రోడ్డు



భావనకాలనీ ఫేజ్-3 వద్ద ఛిద్రమైన రోడ్డు

కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కంటోన్మెంట్‌లోని పలు రోడ్లు ఛిద్రంగా మారాయి. నియోజకవర్గంలో పలు ప్రధాన, అంతర్గత రోడ్లకు తూట్లు పడుతున్నాయి. దాంతో ప్రజల తిప్పలు పెరుగుతున్నాయి. చిన్నపాటి వర్షాలకే పలురోడ్లు గుంతలమయంగా మారాయి. వీటిలో వర్షపు నీరు చేరటంతో అధ్వాన్నంగా మారుతున్నాయి. వర్షాలు తగ్గుముఖం పడితే గాని వీటికి మరమ్మతులు చేయలేమని బోర్డు అధికారులు చెబుతుండటంతో ప్రజలకు దిక్కుతోచటం లేదు.

- సికింద్రాబాద్, ఆగస్టు 17(ఆంధ్రజ్యోతి)



చినతోకట్ట ప్రధానరోడ్డుపై గుంతల్లో నిలిచిన వర్షపునీరు



టెంపుల్‌రాక్ ఎన్‌క్లేవ్ వద్ద వర్షపునీటితో నిండిన గుంతల రోడ్డు



కంటోన్మెంట్ వర్క్‌షాపు వద్ద గుంతలు పడిన రోడ్డు



జన్మాష్టమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి

మారేడుపల్లి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీకృష్ణ భగవానునికి పూజలు నిర్వహించినట్లు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. శనివారం రాత్రి జన్మాష్టమిని పురస్కరించుకొని కంటోన్మెంట్ యాదవసంఘం అధ్యక్షులు సి.సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో సాయంత్రం నిర్వహించిన వేడుకలకు ఎంపీ అనిల్‌కుమార్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ దయానంద్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమ, వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్ యాదవ్, సీనియర్ నాయకులు సర్వేశ్వర్, స్కైలాబ్, కట్టెల శ్రీనివాస్, మహేష్, మోహన్, పలువురు స్వామివారిని దర్శించుకున్నారు.



గౌరీ శంకర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

గౌరీ శంకర్‌ను పరామర్శించిన తలసాని

తిరుమలగిరి ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ప్యారసాని గౌరీ శంకర్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం తిరుమలగిరి లాల్‌బజార్ శ్రీనగర్‌కాలనీలోని గౌరీశంకర్ నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి, సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టీఎన్ శ్రీనివాస్, టీమ్ శ్యామన్న యువసేన వార్డు-7 సభ్యులు పాల్గొన్నారు.



ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొగులరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. కాశీం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆగస్టు 21న ఓయూలో జరిగే కార్యక్రమానికి రావాలని ఆహ్వానం పలికారు

దేవాలయాల అభివృద్ధికి భక్తులు సహకరించాలి

బోయినపల్లి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : హిందువులంతా ఐక్యతగా ఉంటూ ఆలయాల అభివృద్ధికి భక్తులు, దాతలు సహాయ సహకారాలు అందించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు ఒకటోవార్డు పరిధిలోని కడక్‌పుర కృష్ణారెడ్డి కాలనీలోని సిద్ధిధాత్రి దుర్గాభవాని ఆలయ ముఖద్వార నిర్మాణ పనులను



ఆలయ ముఖద్వార నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జంపన్న ప్రతాప్

అలయ కమిటీ ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో చేపడుతున్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమానికి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ముఖ్యఅతిథిగా హాజరై నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రభుకుమార్ గౌడ్, శ్రీనివాస్, రాకేష్, నర్సింగ్ రావు, వరప్రసాద్, ముకేశ్ యాదవ్, పవన్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సుదర్శన మహాయజ్ఞం

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : వేద మంత్రోచ్ఛారణలు, భక్తి శ్రద్ధల నడుమ సికింద్రాబాద్ శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో శ్రీ సుదర్శన మహాయజ్ఞం నిర్వహించారు. ఆదివారం సికింద్రాబాద్ శ్రీరామానుజ సిద్ధాంతసభ ఆధ్వర్యంలో ఈ యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పెరుమాళ్, తాయర్ యాగశాల ప్రవేశం, తిరువారాధన, రక్షాబంధనం, యజ్ఞ ప్రారంభం, పూర్ణాహుతి, మంగళాశాసనం, శాత్తుముర్రై, తీర్థప్రసాద గోష్ఠిలను నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఆత్మీయ బోధనలు.. తరలివచ్చిన క్రైస్తవులు

బర్కత్‌పుర, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): లార్డ్ చర్చ్ పాస్టర్ రాజ్‌ప్రకాష్ పాల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో పశ్చాత్తాప సమావేశాల పేరుతో నిర్వహించిన సభలు ఆదివారం ముగిశాయి. నగరంలోని వివిధ ప్రాంతాలు, రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వేలాది మంది క్రైస్తవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ రాజ్‌ప్రకాష్‌పాల్, సిస్టర్ జెస్సీ పాల్ క్రైస్తవులకు ఆత్మీయ బోధనలు అందించారు. క్రైస్తవులు ఆత్మీయ జీవితంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంతో యేసు క్రీస్తుపై నిరీక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈసందర్భంగా దేశానికి, రాష్ట్రానికి అన్ని విధాలుగా మంచి జరగాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు చేశారు.

నాలా పరిసర ప్రాంతాల్లో దోమల బెడద

- ఫాగింగ్ చేస్తున్నా ఫలితం లేదు
- ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని వినతి

బౌద్ధనగర్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న భారీవర్షాలతో పాటు డ్రైనేజీలు పొంగిపొర్లటం, నాలాల నుంచి బస్తీలోకి రివర్స్‌లో మురుగునీరు రావటంతో సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్ నాలా పరివాహక ప్రాంతాల్లో నివశించే వారికి దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. జీహెచ్‌ఎంసీ ఎంటామాలాజీ అధికారులు దోమల నివారణపై చర్యలు చేపట్టినప్పటికీ బస్తీలు, మురికివాడలు, మురుగునీరు పొంగే ప్రధాన రహదారులపై దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. వీటివల్ల వ్యాధులు వ్యాపించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్షాలు కురవటంతో నాలాల్లో చెత్తచెదారం పేరుకుపోవటం, గుంతల్లో వర్షపునీరు నిల్వ ఉండటం, మ్యాన్‌హోల్స్ పొంగి మురుగునీరు రోడ్లపై పారటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. బౌద్ధనగర్ డివిజన్‌లోని అంబర్‌నగర్, పుల్లయ్యబావి, న్యూఅశోక్‌నగర్, షాబాద్‌గూడ, మహ్మద్‌గూడ, సీతాఫల్‌మండి డివిజన్‌లోని బ్రాహ్మణబస్తీ, శ్రీనివాసనగర్, ఫ్రైడే మార్కెట్, అన్నానగర్, భవానీనగర్ తదితర ప్రాంతాల్లో నాలాలున్నాయి. నాలాల పరిసరాల ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు నివసిస్తున్నారు. భారీవర్షాలు కురిసినప్పుడు నాలాల నుంచి రివర్స్‌లో బస్తీల్లోకి మురుగునీరు రావటం, బురదతో పాటు చెత్తచెదారం బస్తీలో పేరుకుపోవటంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయని స్థానిక మహిళలు వాపోతున్నారు. నాలాల వెంబడి ఫ్యాగింగ్ చేస్తున్నా ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు. నాలా పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు సవ్యంగా నిర్వహించి దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చెత్తపాయింట్ల వద్ద దోమల వ్యాప్తి

బౌద్ధనగర్, సీతాఫల్‌మండి డివిజన్లోని కొన్ని ప్రదేశాల్లో చెత్త వేసే పాయింట్లను ఏర్పాటు చేశారు. రోడ్డు మీద ఊడ్చిన చెత్తను పారిశుధ్య సిబ్బంది రిక్షాల ద్వారా ఈ పాయింట్ల వద్ద చెత్తను వేస్తారు. ఇంట్లో చెత్తతో



న్యూఅశోక్‌నగర్ నాలా వద్ద పేరుకుపోయిన బురద

పాటు వ్యాపారులు ఈ పాయింట్ల వద్ద చెత్తను వేస్తుంటారు. దీంతో విపరీతంగా దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. సీతాఫల్‌మండి సురేష్ థియేటర్ వద్ద ఉన్న ఖాళీస్థలం వద్ద చెత్తను వేయటానికిడబ్బాలను ఏర్పాటు



మహ్మద్‌గూడ ప్రధాన రహదారిపై పారుతున్న మురుగునీరు

చేశారు. కానీ చాలామంది డబ్బాలో వేయకుండా కిందనే పడవేస్తున్నారు. దీంతో పాటు డేడ్‌లాక్ భవనం వద్ద దోమల బెడద ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫాగింగ్ చేయాలి



సీతాఫల్‌మండి ఇందిరానగర్‌కాలనీ, రామాలయం వద్ద, మురికివాడల్లో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఇటీవల వర్షాలు కురవటంతో పాటు డ్రైనేజీలు లీకైనప్పుడు మురుగు రోడ్లపై నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి చెందుతున్నాయి. మలేరియా విభాగం వారు ఫాగింగ్ చేయాలి. పారిశుధ్య పనులు సవ్యంగా జరిగితే వ్యాధులను నివారించే అవకాశముంది.

- పంపర యాదగిరి, ఇందిరానగర్‌కాలనీ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



బౌద్ధనగర్ నేతాజీ పాఠశాల ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతంలో రోడ్లపై మురుగు నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ ప్రాంతంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య విభాగం తగిన చర్యలు తీసుకోవాలి. చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలి. దోమలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

- లావణ్య, బౌద్ధనగర్

నిబంధనలు పాటించాలి : సీఐ

- మండపాల వద్ద గట్టి నిఘా ఉంచాలి
- సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి

అడ్డగుట్ట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి సూచనలు ఇచ్చారు. ఆదివారం రాత్రి తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుకారాంగేట్ అడ్డగుట్ట, సాయినగర్, మరాఠ బస్తీ, మహేంద్రాహిల్స్, ఈస్ట్‌మారేడుపల్లి, వెంకట్‌నగర్, శాస్త్రినగర్, ఇందిరాలక్ష్మీనగర్



మండప నిర్వాహకులతో సమావేశమైన తుకారాంగేట్ సీఐ శ్రీకాంత్‌రెడ్డి

ప్రాంతాల్లో మండపాలు ఏర్పాటు చేసుకుంటే నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలని తెలిపారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు చేసుకోవాలి, డిజేలకు అనుమతి లేదని, ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండపాలు ఏర్పాటుకు మీ సేవాలో లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలకు కారకులైన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డుకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేసుకోవద్దని, బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సీఐ కిరణ్‌కుమార్, డీఐ శ్రీనివాస్, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

తార్నాకలో రక్తదాన శిబిరం

తార్నాక, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : సినీ నటుడు చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం తార్నాకలో చిరంజీవి, పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్యఅతిథిగా శిబిరాన్ని ప్రారంభించారు. కాగా సాయంత్రం ముగింపు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తీగుళ్ల రామేశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాతలకు సర్టిఫికెట్‌లతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సమయానికి రక్తం లభ్యం కాక ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, ఆపద సమయంలో ఆదుకోవాలనే ఉద్దేశంతో చిరంజీవి, పవన్ కల్యాణ్ ఫ్యాన్స్



రక్తదాతలకు సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తీగుళ్ల రామేశ్వర్ గౌడ్ తదితరులు

అసోసియేషన్ సభ్యులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, శివశంకర్, నాగులు, కిరణ్ కుమార్, బీజేపీ నాయకులు వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేస్తాం

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు యశ్వంత్ అంబేడ్కర్

పంజాగుట్ట, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా జరిగే అన్ని ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావు అంబేద్కర్) జాతీయ అధ్యక్షుడు, అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్‌రావు యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. ఈవీఎంలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి, కలిసి వచ్చే పార్టీలతో కలిసి ఈ నెల 19న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్‌ను, ఇతర కార్యవర్గాన్ని ప్రకటించి, వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనార్టీల పక్షాన నిలబడే పార్టీ ఏదీ లేదని, ఒక్క తమ పార్టీ మాత్రమే వారి పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతుందన్నారు. దక్షిణాదిలో తమ పార్టీ అడుగు పెడుతోందని, తమిళనాడులో అక్కడ అధికారంలో ఉన్న పార్టీతోను, మిగతా రాష్ట్రాలలో తమతో కలిసి వచ్చే పార్టీలతో పనిచేస్తామని అన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని, రాబోయే అన్ని ఎన్నికలలో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలలో రథయాత్ర, జీహెచ్‌ఎంసీలో పాదయాత్రలు చేపడుతామని గాలి వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గవ్వల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ముబాషీర్, డాక్టర్ అర్చన, దుర్గం లచ్చయ్య, కోశాధికారిగా మురళి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా డాక్టర్ వనజ, ఉద్యోగుల విభాగం అధ్యక్షుడిగా కె.మల్లయ్య, ముస్లిం వింగ్ అధ్యక్షుడిగా సయ్యద్ ఎజాజ్ హుస్సేన్, యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఎండీ అక్బర్ అలీ, తదితరులు నియమితులయ్యారు. వీరితో పాటు ఏడు జిల్లాలకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించారు. ఈ సమావేశంలో పార్టీ తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి డాక్టర్ చంద్రకాంత్, ఏపీ అధ్యక్షుడు యు.దేవీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'వోక్సెన్'లో బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ చాంపియన్‌షిప్ కోసం తెలంగాణ యువ క్రీడాకారులను సన్నద్ధం చేసేందుకు నగరంలోని వోక్సెన్ విశ్వవిద్యాలయంలో బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరాన్ని తెలంగాణ బాస్కెట్‌బాల్ సంఘం (టీబీఏ) నిర్వహిస్తోంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్టు టీబీఏ కార్యదర్శి పృథ్వీశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ట్రయల్స్‌లో ప్రతిభావంతులైన 25 మంది అమ్మాయిలు, 24మంది అబ్బాయిలను శిబిరానికి ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులను వోక్సెన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ రౌల్ వి.రోడ్రిగేజ్ అభినందించారు.



6వ వార్డు పరిధిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, భానుకు నర్మద

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతాం

బోయినపల్లి, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం, కంటోన్మెంట్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. బోర్డు 6వ వార్డు పరిధిలోని బోయినపల్లిలో గల ఆరవెల్లి, రాయల్ ఎన్‌క్లేవ్ కాలనీల్లో రూ.39 లక్షల బోర్డు నిధులతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ, ఓపెన్ నాలాలను ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదలు హాజరై స్థానికులతో కలిసి పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు జంపన ప్రతాప్, బద్దం బల్వంత్ రెడ్డి, ముప్పిడి మధుకర్, మారుతీ గౌడ్, బీజేపీ వార్డు ప్రెసిడెంట్ ప్రతీక్ జైన్, కాలనీవాసులు చంద్ర ప్రకాష్, జయ గౌడ్, వేణగోపాల్ రెడ్డి, సురేష్, జ్ఞానేశ్వర్, రవి, సెల్వరాజ్, శ్రీరామ్, కన్నాబీరామ్, హర్ష, శివ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ సునీతకు డాక్టరేట్

సామాజిక సేవను గుర్తిస్తూ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుంచి మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత డాక్టరేట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనచారి చేతుల మీదుగా అవార్డును సునీత అందుకున్నారు.

- చిలకలగూడ, ఆంధ్రజ్యోతి

బహుజన రాజ్య స్థాపనే లక్ష్యం

తార్నాక, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో బహుజన రాజ్య స్థాపనే లక్ష్యంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పని చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. గాలి వినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు భీమ్‌రావ్ యశ్వంత్ అంబేడ్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొ. గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వానికై రిపబ్లికన్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అనంతరం భీమ్‌రావ్ యశ్వంత్ అంబేడ్కర్ మాట్లాడుతూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని రాష్ట్రంలో అంబేడ్కర్ సమతా రాజ్యాన్ని స్థాపించడమే లక్ష్యమని తెలిపారు.